# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 19 డిసెంబర్ 2025




# మల్లారెడ్డి చెరువు మినీ ట్యాంక్ బండ్ ధ్వంసం

**ఆలనాపాలనా లేక అధోగతి పాలైన ట్యాంక్ బండ్ సుందరీకరణ**

**గ్రానైట్ రాళ్లు, విద్యుద్దీపాల దొంగతనం, చెట్ల నరికివేత**

**గంజాయి, డ్రగ్స్, మద్యానికి అడ్డాగా మినీ ట్యాంక్ బండ్**

**నమస్తే ఆర్మూరు' కార్యక్రమంలో భాగంగా మినీ ట్యాంక్ బండ్ సందర్శన**

**కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు శాపమని జీవన్ రెడ్డి ధ్వజం**



ఆర్మూర్, డిసెంబర్18 (నినాదం) : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మూడు కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి చేసిన ఆర్మూర్ పట్టణంలోని మల్లారెడ్డి చెరువు మినీ ట్యాంక్ బండ్ కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ధ్వంసం అయిందని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జీవన్ రెడ్డి ఆర్మూర్ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన జనతా గ్యారేజ్ లో ఈ మినీ ట్యాంక్ బండ్ దుస్థితి పై అరుంధతి నగర్ వాసులు పిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన మాజీ జీవన్ రెడ్డి మల్లారెడ్డి మినీ ట్యాంక్ బండ్ ధ్వంసం, అక్కడి విలువైన వస్తువుల చోరీపై క్రైం నెంబర్-8గా నమోదు చేసి గురువారం ఆయన బీఆర్ఎస్ నేతలతో కలిసి 'నమస్తే ఆర్మూరు' కార్యక్రమంలో భాగంగా మినీ ట్యాంక్ బండ్ ను సందర్శించారు. కేసీఆర్ ప్రభుత్వ సహకారంతో తాను పగలనక, రాత్రనక శ్రమించి చెరువు చుట్టూ అభివృద్ధి చేసిన ట్యాంక్ బండ్ నేటి దుస్థితిని చూసి ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆలనాపాలనా లేక అధోగతి పాలైన ట్యాంక్ బండ్ సుందరీకరణ నేడు కనుమరుగైందన్నారు. మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధిలో భాగంగా అందంగా అలంకరించిన గ్రానైట్ రాళ్లను పెకిలించి ఎత్తుకెళ్లారని, రోడ్డుకిరువైపులా ఏర్పాటు చేసిన విద్యుద్దీపాల దొంగతనం జరిగిందని, పదేళ్ళపాటు తమ ప్రభుత్వ హయాంలో పెంచిన చెట్లను నరికివేశారని జీవన్ రెడ్డి అన్నారు. క్లీన్ అండ్ గ్రీన్ కనిపించడం లేదని, ట్యాంక్ బండ్ ప్రాంతమంతా చెత్తాచెదారంతో నిండిపోయి కంపు కొడుతోందని, పట్టణ పౌరులు వ్యాయామం చేసుకోవడానికి వీలుగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను నాశనం చేశారని, ఎక్కడ చూసినా ఏపుగా పెరిగిన ముళ్ల పొదలే కనిపిస్తున్నాయని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. మల్లారెడ్డి చెరువు మినీ ట్యాంక్ బండ్ ఏరియా గంజాయి, డ్రగ్స్, మద్యానికి అడ్డాగా మారిందని, మినీ ట్యాంక్ బండ్ వద్ద ఎక్కడ చూసినా తాగిపడేసిన మద్యం సీసాలే పడి ఉన్నాయని ఆయన చెప్పారు. ఈ మినీ ట్యాంక్ బండ్ రెండేళ్లలో ఎలాంటి ఆలనాపాలనా లేక డంపింగ్ యార్డు గా మారి దుర్గంధం వెదజల్లుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. టూరిజం అభివృద్ధి కోసం తెప్పించిన పడవలను కూడా ఎత్తుకెళ్ళి అమ్ముకున్నారని ఆయన పేర్కొంటూ ఇంత మోసం జరుగుతున్నా ఆర్మూర్ మునిసిపల్ శాఖ అధికారులు ఏం చేస్తున్నారని మండిపడ్డారు. ఆర్మూర్ పట్టణంలోని మురికి నీరంతా మల్లారెడ్డి చెరువు ట్యాంక్ బండ్ లోకి వదులుతున్నారని, దీంతో ఈ ట్యాంక్ బండ్ లోని నీరంతా కలుషితంగా మారిందన్నారు. దుర్గంధం భరించలేక నరకం చూస్తున్న అరుంధతి నగర్ వాసులు జీవన్ రెడ్డి జనతా గ్యారేజ్ లో పిర్యాదు చేశారని, దీనిపై స్పందించి తాను 'నమస్తే ఆర్మూరు' కార్యక్రమంలో భాగంగా మినీ ట్యాంక్ బండ్ ను పరిశీలించానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునిసిపాలిటీ పనితీరుపై మండిపడ్డారు. సమస్య ఎక్కడుంటే తాను అక్కడుంటా నని, ప్రజల సమస్యల పరిష్కారానికి పోరాడుతానని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు శాపమని జీవన్ రెడ్డి ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా మునిసిపల్ శాఖను నిర్వహిస్తున్న రాష్ట్రంలోని పురపాలక సంఘాలు ఇంత సర్వనాశనం కావడం సిగ్గు చేటు అని, దీనికి సీఎం రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలని జీవన్ రెడ్డి అన్నారు.

# పరుగు వీరుడు ప్రతిభకు పేదరికం అడ్డంకి

**పరుగు పందెంలో.. అంతర్జాతీయ స్థాయిలో సెలెక్ట్ అయిన సతీష్**

**నేపాల్ వెళ్లేందుకు 50 వేలకు పైగా ఖర్చు**

**ఆర్థిక ఇబ్బందులతో దాతల సహకారం కోసం ఎదురుచూపులు**










**కోదాడ/అనంతగిరి (నినాదం):** అంతర్జాతీయ స్థాయిలో క్రీడల్లో రాణించి రాష్ట్రానికి కీర్తిప్రతిష్ఠలు తీసుకురావాలనేది అతని ఆకాంక్ష. అయితే పేదరికం వారి ప్రతిభకు, ఉత్సాహానికి బంధనాలు వేస్తోంది. ఈనెల 28న నేపాల్‌లో జరిగే అంతర్జాతీయ యూత్ గేమ్స్ ఛాంపియన్షిప్ 2025 కు సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం వెంకట్రాపురం గ్రామానికి చెందిన వద్దేబోయిన సతీష్ ఎంపికయ్యారు. ప్రయాణ ఖర్చులకు గానూ సతీష్ కు 50 వేల వరకు ఖర్చు అవుతుంది. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న సతీష్ దాతల సహాయం కోసం ఎదురుచూస్తున్నాడు... దాతలు ముందుకు అవకాశం ఇస్తే తన ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో నిరూపిస్తానంటూ నినాదంతో పేర్కొన్నాడు... గత నెల 12వ తారీఖున నేషనల్ యూత్ ఛాంపియన్షిప్ పోటీల్లో 100 మీటర్ల పరుగు పందెంలో 8 రాష్ట్రాల నుండి పాల్గొన్న క్రీడాకారులతో పోటీపడి ఆ పరుగు పందెంలో 10.24 సెకండ్ లో పూర్తిచేసి మొదటి స్థానంలో నిలిచి సతీష్ గోల్డ్ మెడల్ పతకం సాధించారు. ప్రస్తుతం అంతర్జాతీయ స్థాయిలో ఎంపిక సాధించిన డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నాడు... దాతలు ఎవరైనా ఉంటే ముందుకు వచ్చి సహాయం చేయాలని కోరుతున్నాడు.

## సమస్యల వలయంలో బసవన్న గడ్డ

**పట్టించుకోని అధికారులు.. ఇబ్బందులు పడుతున్న ప్రజలు**

**బీఆర్ ఎస్ జిల్లా నాయకులు షేక్ జహంగీర్**





**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 18 (నినాదం) :** వనపర్తి పట్టణం లోని 31వ వార్డు బసవన్న గడ్డ సమస్యల వలయంలో చెక్కు కుంది. వార్డులో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బీఆర్ఎస్ జిల్లా నాయకులు షేక్ జాహంగీర్ అన్నారు. ఎన్నో సార్లు అధికారులకు సమస్యలు వివరించిన నిర్లక్ష్యం వహిస్తున్నారని, పని చేయకుండా కుంటి సాకులు చూపుతూ కాలం గడుపుతున్నారని షేక్ జహంగీర్ ఆవేదన వ్యక్తం చేశారు. వార్డులో అవసరం ఉన్న చోట రోడ్లు వేయకుండా అవసరం లేని చోట్ల రోడ్లు వేసి కాంట్రాక్టర్లకు చేకూరుస్తున్నారని ఆయన ఆరోపించారు. కాలనీలో విద్యుత్తు స్తంభాలు అస్తవ్యస్థంగా ఉన్నాయని, రోడ్ల మధ్యలో, డ్రైనేజీలో విద్యుత్తు స్తంభాలు ఉండడం వల్ల ప్రజలకు ఇబ్బంది కలగడంతోపాటు ఆందోళన చెందుతున్నారని ఆయన వాపోయారు. పూర్తిగా నివాసాలు ఉన్న చోట దాదాపు 100ఫీట్లు సీసీ రోడ్లు లేవని, వర్షాలు పడితే ప్రజలు బురదలో నడవవలసి వస్తుందని చెప్పారు. దీనివల్ల దోమలు వ్యాప్తి చెంది పలువురు రోగాల బారిన పడుతున్నారని అన్నారు. మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి వార్డులో పర్యటించాలని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని షేక్ జహంగీర్ డిమాండ్ చేశారు



# పెద్దాయన పరపతి తగ్గలే..!

**పంచాయతీ ఎన్నికల్లో జీవన్ మార్క్**

**జీవన్ రెడ్డికి 53. సంజయ్ కి 20.**

**బిజెపి 7 బిఆర్ ఎస్ 2 తటస్తులు 19**



**జగిత్యాల ప్రతినిధి, డిసెంబర్ 18 నినాదం :** కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం ఉండదు.. కండువా కప్పు కోరు.. జై కాంగ్రెస్ అనరు.. ధర్నాలో పాల్గొనరు. జయంతి వర్ధంతిలు చేయరు. వీళ్లంతా ఫిరాయింపు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కొటారి ఇది. పెద్దాయన జీవన్ రెడ్డి 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీని కంటికి రెప్పలా కాపాడుతూ వస్తున్నారు. ఆయన వెంట ఉండే కార్యకర్తలు గెలిచిన సర్పంచులు బరి గీసి నిలబడి ధర్నాలు చేస్తారు జై కాంగ్రెస్ అంటారు. రొమ్ము విరుచుకొని నిలబడతారు. కానీ విచిత్రం ఏంటంటే వీళ్లంతా మావోళ్లే అని పిరాయింపు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చెప్పుకోవడం విశేషం. గడిచిన సర్పంచ్ ఎన్నికల్లో జగిత్యాల నియోజకవర్గంలో 101 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఇందులో 53 గ్రామపంచాయతీలు ఒరిజినల్ కాంగ్రెస్ సర్పంచులు గెలుపొంది పెద్దాయన జీవన్ రెడ్డి పక్కన నిలిచారు. అటు ఇటు కాకుండా ఊగిసలాడుతూ కనీసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటో పెట్టుకోవడానికి కూడా ఆలోచించే ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కొఠారిలో సగం టిఆర్ఎస్ పార్టీ సగం కాంగ్రెస్ పార్టీతో ఉన్న 20 మంది సర్పంచులు గెలుపొంది ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పక్కన నిలిచారు. ఇంకో 16 మంది సర్పంచులు గెలుపొంది ఈ పెంట మనకెందుకంటూ తటస్థంగా ఉండిపోయారు. మిగతా సీట్లు బిజెపి ఒరిజినల్ టిఆర్ఎస్ ఇండిపెండెంట్ లు గెలుచుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీలో చేరడం కోసం సర్పంచులు సుముఖంగా ఉన్న ఫిరాయింపు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పక్షాన చేరితే రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఏ పార్టీలో ఉంటారో కూడా తెలియని పరిస్థితి అంటున్నారు. పెద్దాయన జీవన్ రెడ్డి పక్కన ఉంటే రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ జీవన్ రెడ్డిని ఆదరిస్తుందా ఇలాగే వేధించుకు తింటుందా అని అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. జగిత్యాల నియోజకవర్గంలో మూడు మండలాలు ఉన్నాయి జగిత్యాల. జగిత్యాల అర్బన్. రాయికల్ సారంగాపూర్ మండలాల్లో జీవన్ రెడ్డి మద్దతుతో గెలిచిన సర్పంచులు బీరుపూర్ 7 ఎమ్మెల్యే సంజయ్ మద్దతు తో 7 గురు సర్పంచులు గెలుపొందారు. రంగాసాగర్ సర్పంచ్న్ బి ఆర్ ఎ కాగా కోమన్ పల్లి బిజెపి గెలుపొందింది అలాగే చిన్న కొలువై లో టిఆర్ఎస్ సర్పంచ్ గెలుపొందారు మొత్తం 17 మంది సర్పంచులకు 14 కాంగ్రెస్ గెలుచుకుంది. జగిత్యాల రూరల్ మండలానికి సంబంధించి మొత్తం 28 జిపిలు ఉన్నాయి. ఇందులో 14 మంది సర్పంచులు మాజీ మంత్రి జీవన్ రెడ్డి మద్దతుతో గెలుపొందారు. ఫిరాయింపు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మద్దతుతో 7 మంది సర్పంచులు గెలుపొందారు. వీరంతా సగం టిఆర్ఎస్ సగం కాంగ్రెస్ అనే ప్రచారం ఉంది. మిగిలిన అనంతారం , అంతర్గాం. గుల్లపేట, గుట్రాజుపల్లి, మోరపల్లి, తక్కలపల్లి, తాటిపల్లి, తిమ్మాపూర్ సర్పంచులు తటస్థంగా ఉన్నారు. అలాగే జగిత్యాల అర్బన్ మండలంలోని ఐదుగురు సర్పంచుల్లో ముగ్గురు మాజీ మంత్రి జీవన్ రెడ్డి మద్దతుతో గెలుపొందగా మూతి సర్పంచ్ టిఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొందారు. అంబర్పేట సర్పంచ్ పిరాయింపు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మద్దతు గెలిపించారు. రాయికల్ మండలంలోని 31 గ్రామపంచాయతీలో గెలుపొందిన సర్పంచుల్లో 18 మంది మాజీ మంత్రి జీవన్ రెడ్డి మద్దతుతో గెలుపొందారు. ఐదుగురు సర్పంచులు ఫిరాయింపు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మద్దతుతో గెలుపొందారు ధర్మాజీపేట, కట్కాపూర్, కుమ్మరపల్లి, వడ్డలింగాపూర్, శ్రీరామ్నగర్, సర్పంచులు బిజెపి నుంచి గెలుపొందారు. రాయికల్ మండలంలో బిజెపి సత్తా చాటింది. వస్తాపూర్ రామారావుపల్లి మూటపల్లి మాణిక్యతాండ సర్పంచులు తటస్థంగా ఉండిపోయారు. సారంగాపూర్ మండలంలోని 17 గ్రామపంచాయతీలకు గెలుపొందిన వారిలో 11 మంది సర్పంచులు మాజీ మంత్రి జీవన్ రెడ్డి మద్దతుతో గెలుపొందారు. ఆరేపల్లి, ధర్మానాయక్ తాండ సర్పంచులు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మద్దతుతో గెలుపొందారు. సారంగాపూర్ మండలంలో కూడా బిజెపి తన ఖాతా ఓపెన్ చేసింది. అచ్చంపేట సర్పంచ్ స్థానాన్ని బిజెపి గెలుచుకుంది. రేచపల్లి రంగపేట వడ్డెర కాలనీ మేడారం తండా సర్పంచులు తటస్థంగా ఉండిపోయారు. జగిత్యాల నియోజకవర్గం లోని 101 గ్రామ పంచాయతీలకు సింహభాగం సర్పంచ్లను మాజీ మంత్రి జీవన్ రెడ్డి మద్దతుదారులు గెలుచుకొని మరోసారి కాంగ్రెస్ సత్త చాటారు. ఈ ఫిరాయింపు డిస్టబెన్స్ లేకపోతే వందకు వందశాతం కాంగ్రెస్ సర్పంచులు గెలుపు ఉండేదని కాంగ్రెస్ వర్గాలు చెబుతాయి.

## నూతన పాలకవర్గ సభ్యులను అభినందించిన ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి



**ఆర్మూర్, డిసెంబర్ 18 (నినాదం) :** బాల్కొండ నియోజకవర్గంలోని భీంగల్ మండలంలోని, వేల్పూర్ మండలంలోని పలు గ్రామాలలో బుధవారం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు, విజయం సాధించారు. ఆయా మండలాల్లో విజయం సాధించిన నూతన సర్పంచులు,ఉప సర్పంచ్లు, ఆయా గ్రామాల జిపి పాలకవర్గ సభ్యులు బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి వద్దకు విచ్చేసి మర్యాదపూర్వకంగా కలిసి, బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ఆయా గ్రామాలలో విజయం సాధించిన ప్రజాప్రతినిధులను, ఆయా గ్రామాల పాలకవర్గ సభ్యులను సన్మానించి సత్కరించి అభినందనలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ నుంచి విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థులకు తాను ఎల్లవేళలా అండగా ఉంటూ గ్రామాల అభివృద్ధికి తాజా ప్రజా ప్రతినిధులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన తాజా ప్రజా ప్రజాప్రతినిధులు మరోసారి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.

## గులాబీ జెండాను గుండెలకు హత్తుకున్న ప్రజలు

**ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే పంచాయితీలు నిర్వీర్యం**

**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 18 (నినాదం) :** గులాబీ జెండాను ప్రజలు గుండెలకు హత్తుకున్నా రని, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే పంచాయతీలు నిర్వీర్యం అయ్యాయని, పతనం అంచుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. సకాలంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించలేకపోవడం ప్రభుత్వ అసమర్థత అని అన్నారు. ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలు ఆలస్యం చేయడం వల్ల గ్రామ పంచాయతీలు నిర్వీర్యం అయ్యాయని, ప్రభుత్వ పనితీరు బాగుంటే ప్రజలు బ్రహ్మరథం పడతారని చెప్పారు. ప్రజలు ప్రభుత్వం పట్ల తీవ్ర అసహనం, అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఓటు ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పారని నిరంజన్ రెడ్డి విమర్శించా రు. పార్టీపరంగా జరిగిన ఎన్నికలు కాకున్నా గులాబీ జెండా, కెసిఆర్ బొమ్మ, స్థానిక నాయకులు కనిపిస్తే చాలు ప్రజలు గుండెలకు హత్తుకున్నారని, దీన్ని బట్టి ప్రభుత్వంపై ప్రజలలో ఉన్న అసంతృప్తి ప్రస్ఫుటం అయిందని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ అభ్యర్థులకు ప్రజలు ఇచ్చిన మద్దతు చూస్తుంటే ఈ ప్రభుత్వం పతనం అంచులో ఉందని అర్థమౌతుందని, అందుకే బిఆర్ఎస్ విజయ దుందుభి మోగించిందని అన్నారు. అధికార పార్టీ ఎన్ని అరాచకాలకు, దౌర్జన్యాలకు,ప్రలోభాలకు, మాయమాటలకు పాల్పడిన ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. బిఆర్ఎస్ ఎక్కడుంది.. పార్టీని బొంద పెట్టినం అన్నవాళ్ళకు ఈ విజయం చెంపపెట్టులాంటుందని ఘాటుగా విమర్శించారు. ఈ విజయం రేవంత్ అహంకారానికి గుణపాఠం అని, ఇంతటి విజయాన్ని ఇచ్చిన ప్రజలకు, కృషి చేసిన నాయకులకు, కార్యకర్తలకు నిరంజన్ రెడ్డి శుభాకాంక్షలు, ధన్యవాదాలు తెలిపారు.

## సర్పంచ్ గా విజయం సాధించిన భూక్యా జానకిను సన్మానించిన మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్




**డోర్నకల్/మరిపెడ డిసెంబర్ 18(నినాదం) :** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం మూలమర్రి తండా సర్పంచ్ గా ఎన్నికైన భూక్య జానకి రాములు కు శుభాకాంక్షలు తెలియచేసి సన్మానించిన మహబూబాబాద్ జిల్లా మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రామసహాయం సత్యనారాయణ రెడ్డి వారి వెంట తేజావత్ భరత్ కుమార్,సోమానీ, నెహ్రూ,భగవంత చారి,ఓడపెల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచు ఎన్నికల ఫలితాలు.. కాంగ్రెస్ పార్టీకి చెంపపెట్టు

**అభివృద్ధికి బీఆర్ఎస్ బ్రాండ్ అంబాసిడర్ అని నమ్మిన ప్రజలు**

**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్18 (నినాదం) :** సర్పంచ్ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి చెంప పెట్టు అని, అభివృద్ధికి బీఆర్ఎస్ పార్టీయే బ్రాండ్ అంబాసిడర్ అని ప్రజలు నమ్మినారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. మూడవ విడత సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన విజేతలు 12 మందికి, మల్దకల్ మండలం నాగర్ దొడ్డి సర్పంచి నాగర్ దొడ్డి వెంకటేశ్వరమ్మ సత్తెన్న లను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో వీరోచితంగా పోరాడి అధికార పార్టీకి ధీటుగా సమాధానం చెప్పిన నాయకులకు, కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిమల్ల అశోక్, ప్రేమ్ నాథ్ రెడ్డి, హేమంత్ ముదిరాజ్, జోహెబ్ హుస్సేన్, చిట్యాల రాము, పటేల్, జనార్ధన్ రెడ్డి, జార్జ్, కిరణ్, యేసుపూ, మోహన్ గౌడ్, హనుమంత్ తదితరులు పాల్గొన్నారు

## నూతన సర్పంచ్‌గా ఎన్నికైన కాంగ్రెస్ అభ్యర్థి మేకల రాజయ్య ఘన విజయం



**మల్హర్ డిసెంబర్ 18 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం మల్లారం గ్రామ లో నూతన సర్పంచిగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సర్పంచ్ మేకల రాజయ్య కు పార్టీ నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు మేకల రాజయ్య ,గెలుపే లక్ష్యంగా సమిష్టిగా కృషి చేశారని తెలిపారు. మా పార్టీ పూర్తి స్థాయి మద్దతు అందించిందని పేర్కొన్నారు.గెలుపు అనంతరం గ్రామ అభివృద్ధి కోసం ప్రజలు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు కలిసి పనిచేసి మల్లారం గ్రామాన్ని అభివృద్ధి మార్గంలో ముందుకు తీసుకెళ్లాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు. కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్‌ను సన్మానించిన మాజీ మంత్రి



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 18 (నినాదం) :** శ్రీరంగాపూర్ మండల కేంద్రం ఉపసర్పంచ్ గా ఎన్నికైన కల్యాణికారి ఖాజాను గురువారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వనపర్తిలోని తన స్వగృహంలో సన్మానించి అభినందించారు. గ్రామ అభివృద్ధి కోసం కృషి చేసి ప్రజల మన్ననలు పొందాలని, తమకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ శివ సాగర్, గుంటి వెంకటేష్, మండల వాల్మీకి అధ్యక్షులు సంపత్ నాయుడు, బోడా బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నూతన పాలక వర్గాన్ని అభినందించిన ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి



**ఆర్మూర్, డిసెంబర్18 (నినాదం) :** బాల్కొండ నియోజకవర్గం లోని మండల కేంద్రమైన వేల్పూర్ గ్రామ నూతన జిపి పాలకవర్గ సభ్యులను బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి సన్మానించి సత్కరించి అభినందనలు తెలియజేశారు. బుధవారం జరిగిన స్థానిక సంస్థల మూడవ విడత ఎన్నికల్లో వేల్పూర్ గ్రామానికి చెందిన నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, జిపి పాలకవర్గ సభ్యులు వేల్పూర్ లోని ఎమ్మెల్యే నివాస గృహానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గ సభ్యులకు ఎమ్మెల్యే సత్కరించి అభినందనలు తెలియజేశారు. ప్రజల ఆకాంక్ష మేరకు గ్రామ అభివృద్ధికి పాటుపడాలని, తన వంతు సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని మాజీమంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి నూతన పాలకవర్గ సభ్యులకు తెలియజేశారు.

# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం 19 డిసెంబర్ 2025


## మృతుని కుటుంబానికి మాజీ ఎంపీ రావుల ఆర్థిక సాయం



వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 18 (నినాదం) వనపర్తి జిల్లా కేంద్రంలోని నాగవరం 10వ వార్డుకు చెందిన గుజ్జుల శివ అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి అంత్యక్రియల కోసం రూ.5000 ఆర్థిక సహాయాన్ని వార్డు అధ్యక్షులు పెద్దముక్కుల రవి ద్వారా బాధిత కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ గౌడ్, ఎం.మన్యం, కావలి విష్ణు, కృష్ణ, రామస్వామి, మైబు తదితరులు పాల్గొన్నారు

## జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులను అభినందించిన ఎమ్మెల్యే



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 18 (నినాదం):**
వనపర్తి జిల్లా కేంద్రంలో ఈనెల 11నుంచి 13 వరకు నిర్వహించిన అండర్ 14 బాలుర రాష్ట్ర స్థాయి హాకి క్రీడా పోటీల్లో మొదటి స్థానంలో నిలిచిజాతీయస్థాయికి ఎంపికైన వనపర్తి జట్టు క్రీడాకారులను గురువారం వనపర్తిఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అభినందించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉమ్మడిజిల్లాలకు సంబంధించిన 10 జట్లు ఈ పోటీలలో పాల్గొన్నాయని, ఇందులో వనపర్తిజట్టు మొదటి స్థానంలో నిలిచినట్లు వ్యాయామ ఉపాధ్యాయులు తెలిపారు. ఈనెల 22నుంచి 27 వరకు మధ్యప్రదేశ్ లోని టికంగడ్ జిల్లా కేంద్రంలో నిర్వహించేజాతీయ స్థాయి హాకీ క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు వెళ్తున్నట్లు వారుపేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉన్నత విద్యతోపాటువిద్యార్థులకు క్రీడలు ఎంతో అవసరం అని, క్రీడల వల్ల జాతీయ, అంతర్జాతీయస్థాయిలో జన్మనిచ్చిన గ్రామానికి, తల్లిదండ్రులకు, గురువులకు, మనదేశానికే మంచి గుర్తింపు తీసుకురావచ్చునని ఆయన అన్నారు. జాతీయస్థాయిలోమొదటి స్థానంలో నిల్వాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడునూతన సర్పంచులకు సన్మానం



**నిర్మల్ ప్రతినిధి,(బైసా) డిసెంబర్ 18.(నినాదం):**
నిర్మల్ జిల్లాలో బీజేపీ బలపరిచిన నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డ్ మెంబర్ ల ఆత్మీయ సన్మాన సభ నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావ్, బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, బీజేపీ ఎమ్మెల్యే లు, ఎంపీలు, ఇతర రాష్ట్ర నాయకులు ముఖ్య అతిథులుగా విచ్చేయుచున్నారు. కావునా ఇట్టి కార్యక్రమానికి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డ్ మెంబర్ లు, మండల, గ్రామ ముఖ్య నాయకులు, బూత్ అధ్యక్షులు. నేడు ఉదయం 10 గంటలకు తప్పక హాజరు కాగలరనీ తెలిపారు.

## మల్లారం ఉప సర్పంచ్ గా ఎన్నికైన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పురుషోత్తం రావు



**మల్హర్ డిసెంబర్ 18 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం మల్లారం గ్రామ లో నూతన ఉపసర్పంచ్ గా ఎన్నికైన బీ ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అవేర్నేనిపురుషోత్తం రావు, కి మజీ జెడ్పిటిసి గోనే శ్రీనివాస రావు పార్టీ నాయకులుశాలువాతో ఘనంగా సత్కరించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా సమిష్టిగా కృషి చేశారని తెలిపారు. అనంతరం గ్రామ అభివృద్ధికోసం ప్రజలు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు కలిసి పనిచేసి మల్లారంగ్రామాన్ని అభివృద్ధి మార్గంలో ముందుకు తీసుకెళ్లాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో నాయకులు. కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## కార్మికుల షెడ్డులో అగ్నిప్రమాదం

### -సిలిండర్లు పేలడంతో భారీగా ఎగిసిపడ్డ మంటలు

### -కార్మికులు పనుల్లో ఉండడంతో తప్పిన ముప్పు

**హైదరాబాద్,డిసెంబర్18(నినాదం):** షార్ట్ సర్క్యూట్‌తో చెలరేగి మంటలు ప్రమాదకరంగా మారిన సంఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు, ఫైర్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. లింగంపల్లిలో కొనసాగుతున్న క్యాండూర్ భారీ బహుళ అంతస్థుల నిర్మాణానికి పనులు చేసే కార్మికుల షెడ్లలో గురువారం ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలు ఒక్కసారిగా పెద్ద ఎత్తున ఎగిసిపడడంతో షెడ్లలో ఉండే కార్మికులు వంట గ్యాస్ భారీ శబ్దాలు చేస్తూ పేలిపోయాయి. ప్రమాదం జరిగిన సమయంలో అధిక సంఖ్యలో కార్మికులు విధుల్లో ఉండడంతో పెను ప్రమాదం తప్పింది. నిర్మాణ సంస్థ ఉద్యోగుల సమాచారంతో రంగంలోకి దిగిన మాదాపూర్, పటాన్‌చెరువు ఫైర్ అధికారులు 3 గంటలపాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అగ్నిప్రమాదంలో కార్మికులకు సంబంధించిన సామాగ్రి పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. శేరిలింగంపల్లిలో అత్యధిక అంతస్థులతో నిర్మాణాన్ని చేపట్టిన క్యాండూర్ నిర్మాణ సంస్థ, తమ వద్ద పని చేస్తున్న కార్మికుల జాగ్రత్తను గాలికొదిలేసిందని, ఒకే చోట రేకుల షెడ్లను నిర్మించి వందలాది మందిని ఇరుకు గదులలో ఉంచిందని కార్మిక సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవలే చందానగర్‌లో నిర్మాణ కార్మికుల షెడ్లు అగ్నిప్రమాదంలో కాలిబూడిద్కైన సంఘటన మరువకముందే మరో ఘటన చోటు చేసుకోవడం బాధకరమని విచారం వ్యక్తం చేశారు. ప్రాణ నష్టం జరిగితే తప్ప అధికారులు నిర్మాణ సంస్థలపై చర్యలు తీసుకోరంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# స్థానికంలో సత్తా చాటిన ఈటల

**-సర్పంచ్ ఎన్నికల ఫలితాల్లో బల నిరూపణ**

**-అభ్యర్థుల గెలుపులో కీలక పాత్ర పోషించిన ఎంపీ**

**-జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీలలో గెలుపే లక్ష్యం**

**-రాజేందర్ నాయకత్వాన్ని కోరుకుంటున్న నియోజకవర్గ ప్రజలు**





**జమ్మికుంట, డిసెంబర్ 18 (నినాదం) :** హుజూరాబాద్ గడ్డ ఈటల అడ్డా.. అని మరోసారి నిరూపించుకున్నారు మాజీ మంత్రి, ప్రస్తుత మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్. హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలో అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నాయకులకు స్థానిక ఎన్నికల్లో చెమటలు పట్టే విధంగా ఈటల రాజేందర్ తన సత్తా చాటారు. సర్పంచ్ ఎన్నికలకు కేవలం రెండు రోజుల సమయం కేటాయించి అత్యధికంగా బీజేపీ స్థానాలు కైవసం చేసుకోవడంలో ఈటల సఫలీక ృతులయ్యారు.

**జనం నాడి తెలిసిన నేత**

సుమారు 20 ఏండ్లకుపైనే హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజాప్రతినిధిగా విశేష సేవలందించిన ఈటల రాజేందర్.. జనం నాడి తెలిసిన లీడర్ అని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. హుజూరాబాద్ నియోజక వర్గ పరిధిలో లోకల్ బాడీ ఎలక్షన్స్‌లో ఎక్కడ, ఎవర్ని నిలబెడితే గెలుస్తారు? అనే విషయాలపై సంపూర? అవగాహనతో రాజకీయ యుద్ధరంగంలోకి అభ్యర్థులను దించి విజయం సాధించారు. నియోజక వర్గంపైన ఈటలకు పూర్తిస్థాయిలో పట్టు ఉండటం వల్లే సమయం తక్కువగా ఉన్నప్పటికీ తాను నిలబెట్టిన అభ్యర్థులను గెలిపించుకున్న ఘనత ఈటలకే దక్కుతుంది.

**మున్సిపల్‌లో జెండా ఎగురవేయడమే లక్ష్యం**

హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని రాబోయే హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపల్ ఎన్నికల్లో ఈటల రాజేందర్ సత్తా చాటే విధంగా పావులు కదుపు తున్నారు. జమ్మికుంట, హుజూరాబాద్ మున్సిపాలిటీల పీఠాలను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా పక్కా ప్రణాళికతో ముందుకు రాబోతున్నట్లు సమాచారం. ఇందుకు సంబంధించి ప్రత్యేకంగా ద ృష్టి సారించినట్లు తెలుస్తోంది. హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజలు తన నాయకత్వాన్ని కోరుతున్న నేపథ్యంలో ఈటల రాజేందర్ స్థానిక ప్రజల కోరిక మేరకు పూర్తి స్థాయిలో రంగంలోకి దిగే అవకాశా లున్నట్లు టాక్.

## గర్భాశయ క్యాన్సర్ రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా పనిచేయండి



**నాగర్ కర్నూల్ ప్రతినిధి డిసెంబర్ 18 (నినాదం):**
గరాశేయ క్యాన్సర్ నివారణకు ఉపయోగించే HPV (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సిన్ పనితీరు పూర్తిగా కోల్డ్ చైన్ నిర్వహణపైనే ఆధారపడి ఉంటుందని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవికుమార్ నాయక్ తెలిపారు.
జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ సమావేశ మందిరంలో ఫార్మసీ ఆఫీసర్లు, కోల్డ్ చైన్ హ్యాండ్లర్లకు HPV వ్యాక్సిన్ నిల్వ రవాణాపై నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ HPV వ్యాక్సిన్ అత్యంత సున్నితమైనదని, దానిని తప్పనిసరిగా 2°C నుంచి +8°C ఉషో?గ్రత మధ్యే భద్రపరచాలని స్పష్టం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉన్న ఐస్ లైన్డ్ రిఫ్రిజిరేటర్లు ను నిరంతరం పర్యవేక్షిస్తూ, రోజుకు రెండుసార్లు ఉషో?గ్రత రీడింగులను లాగ్ బుక్‌లో నమోదు చేయాలని ఫార్మసీ ఆఫీసర్లను ఆదేశించారు. వ్యాక్సిన్‌ను వ్యాక్సినేషన్ సెషన్లకు తరలించే సమయంలో వ్యాక్సిన్ క్యారియర్లలో తగినన్ని ఐస్ ప్యాక్‌లు ఉండేలా చూసుకోవాలని, నేరుగా సూర్యకాంతి తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లాను గరాశేయ క్యాన్సర్ రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా 14 ఏళ్ల వయస్సు గల బాలికలందరికీ HPV వ్యాక్సిన్ అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ వ్యాక్సిన్ పూర్తిగా సురక్షితమైనదని తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు. శిక్షణా కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి రాజగోపాలచారి, ఓ .శ్రీనివాసులు, ఫార్మసీ ఆఫీసర్ సురేష్, జిల్లా వ్యాక్సిన్ స్టోర్ మేనేజర్ కుమార్, వీసీసీఎం దివ్యతో పాటు వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఫార్మసీ ఆఫీసర్లు, కోల్డ్ చైన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై టిఎన్జీవో సంఘం కృషి

**-ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై టిఎన్జీవో సంఘం కృషి**

**-టీఎన్ జీఓ జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్**



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 18 (నినాదం) :**
నీటిపారుదల శాఖ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై టిఎన్జీవో సంఘం కృషిచేస్తుందని టీఎన్ జీఓస్ జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ అన్నారు. గురువారం సంఘం జిల్లా కార్యాలయంలోని స్వర్గీయ బి. స్వామినాథం సమావేశం మందిరంలో నీటిపారుదల శాఖ సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పందిరి స్వామి కెపి సునీత అధ్యక్షతన ఏర్పాటుచేసిన నీటిపారుదల శాఖ ఉద్యోగుల సంఘం సర్వసభ్య సమావేశానికి ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నెత్తికుంట శేఖర్, నీటిపారుదల శాఖ ఉద్యోగుల సంఘం ఆడహాక్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సంఘం లక్ష్మణరావు, రాష్ట్ర కో కన్వీనర్ నజీర్ అహ్మద్, టీఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షులుగైని గంగారం,రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సుమన్ సదరు శాఖ ఉద్యోగుల సమస్యలపై మాట్లాడుతూ 2025 26 సంవత్సరానికి గాను నీటి పారుదల శాఖ ఉద్యోగుల ఐక్యతను అభినందిస్తూ ఉద్యోగస్తుల సమస్యల పరిష్కారానికి టీఎన్జీవో సంఘం వెంట రావాలని త్వరలో టిఎన్జీవో రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మారం జగదీశ్వర్, ఎస్ ఎం హుసేని ఆధ్వర్యంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిర్వహించబోయే ఉద్యమ కార్యచరణకు తామందరూ కలిసికట్టుగా రావాలని కోరారు. అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర నీటిపారుదల శాఖ నిజామాబాద్ జిల్లా ఉద్యోగులను అభినందించి భవిష్యత్తులో టీఎన్జీవో ఆధ్వర్యంలో నిర్వహించే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అనంతరం నీటి పారుదుల శాఖ ఉద్యోగుల సంఘం 2025 26 సంవత్సరానికి గాను నిర్వహించే జిల్లా ఎన్నికలకు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన సుధాకర్ మాట్లాడుతూ నీటిపాదుల శాఖ ఉద్యోగుల సంఘం ఎన్నికల్లో గాను అన్ని పదవులకు సింగిల్ సెట్ నామినేషన్ వచ్చినందున అన్ని పదవులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్టుగా తెలిపారు.

# ఇల్లందులో విచిత్ర దొంగతనం

**నూతన ఇంటికి బిగించిన తలుపులు ఇతర వస్తువులు**

**ఇల్లందు డిసెంబర్ 16 , నినాదం :**
నూతనంగా నిర్మించిన ఇంట్లో సోమవారం అర్ధరాత్రి దొంగలు చొరబడి ఇంటికి బిగించిన నూతన టేకు తలుపులు, ఫ్యాన్లు, పంపు మోటారు, సింకులు, వాష్ బేసిన్లు, విద్యుత్ బల్బులు, ఇతర వస్తు సామాగ్రిని దోచుకెళ్లిన సంఘటన మండలంలోని పాత రొంపేడు చెక్ పోస్ట్ వద్ద చోటుచేసుకుంది. ఈ విచిత్ర దొంగతనానికి సంబంధించిన పూర్తి వివరాలను బాధితుడు వేములపల్లి వెంకటేశ్వర్లు తెలిపారు. సింగరేణి రిటైర్డ్ ఉద్యోగినైన తాను ఇటీవల నూతనంగా చెక్ పోస్ట్ సమీపంలో ఇంటి నిర్మాణం చేపట్టి రెండు రోజుల క్రితం గృహప్రవేశం చేసినట్లు తెలిపారు. ఇంటికి తాళాలు వేసుకొని మరో ఇంటి వద్దకి వెళ్ళామని అయితే మంగళవారం ఉదయం 10:30 గంటలకు నూతనంగా నిర్మించిన ఇంటికి వచ్చి చూడగా ఇంటికి బిగించినటువంటి మూడు దర్వాజాలకు చెందిన టేకు తలుపులు ఇంట్లో కొన్ని గదుల్లో ఉన్నటువంటి విద్యుత్ ఫ్యాన్లు, బాత్రూం ఇతర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సింక్లు వాష్ బేసిన్లు పంపు మోటారు విద్యుత్ బల్బులను ఎత్తుకెళ్లారని వాపోయారు వీటి విలువ సుమారు రూ 3.50 లక్షలకు పైగా ఉంటుందన్నారు. ఈ విషయమే పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇది ఇలా ఉండగా గతంలో ఎక్కడ కనివిని ఎరుగని రీతిలో దొంగలు ఇంటికి బిగించినటువంటి తలుపులను ఇతర వస్తువులను ఎత్తుకెళ్లడం ఆశ్చర్యానికి గురి చేసిందని స్థానికులు వాపోయారు. దీన్నిబట్టి చూస్తే దొంగలు చోరీ సమయంలో ఎలాంటి వస్తువులైన ఎత్తుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుందని ఈ తరహా దొంగతనాలు ప్రజలను ఒకింత భయాందోళన గురి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

## స్థానిక ఎన్నికల్లో బలపడ్డాం

### బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు

**యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 18(నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన బీజేపీ సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు పాల్గొన్నారు. దీనిలోభాగంగా ఆయన మాట్లాడుతూ.. ' యాదాద్రి భువనగిరి జిల్లాలో 4 సర్పంచులు 20 మంది ఉపసర్పంచ్లు 1000 వార్డులు గెలిచాం. రాష్ట్రంలో 900 సర్పంచులు 1200 ఉపసర్పంచ్లు 10,000 మంది వార్డులను గెలిచాం. గతంలో 162 సర్పంచ్ స్థానాలను ఉండేది. గ్రావిరీణ ప్రాంతాలలో కూడా బీజేపీ బలం పెరుగుతుంది. కాంగ్రెస్ పార్టీ అధికార బలంతో, అవినీతి, అరాచకంతో గెలిచింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బీజేపీ పథకాల పేరు మార్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. బీఆర్ఎస్ పార్టీ పని అయిపోయింది వారి అవినీతి గురించి వారి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనలో మినిస్టర్ పీఏలు తుపాకులు పెట్టి బెదిరిస్తున్నారు, రాజ్యాంగం విరీద గౌరవం లేని వ్యక్తి రాహుల్ గాంధీ. బీఆర్ఎస్ పార్టీనే ఫిరాయింపుల మొదటి ప్రోత్సహించింది. ప్రభుత్వం ఒత్తిడితో స్పీకర్ రాజ్యాంగం వ్యతిరేకంగా తీర్పు ఇచ్చారు. రాహుల్ గాంధీ సోనియాగాంధీ వారి వారి కేసులలో బెయిల్ పై ఉన్నారు. బీజేపీ వారిపై కేసు పెట్టలేదు దర్యప్తు సంస్థలు కేసు పెట్టాయి. మా పార్టీ కార్యాలయంలపై దాడి చేస్తే లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ వస్తే కాంగ్రెస్ పార్టీదే పూర్తి బాధ్యత' అని రామచంద్రరావు పేర్కొన్నారు.

## నాంపల్లి కోర్టుకు బాంబు బెదరింపు

**హైదరాబాద్,డిసెంబర్18(నినాదం):** నాంపల్లి కోర్టుకు బాంబు బెదిరింపు వచ్చింది. కోర్టులో బాంబు పెట్టామంటూ గుర్తుతెలియని వ్యక్తులు బెదిరింపులకు పాల్పడ్డారు. ఈ రోజు ఉదయం 11.30 గంటల ప్రాంతంలో బెదిరింపు మెయిల్‌ను పంపారు. నేడు రెండు గంటల సమయంలో కోర్టును పేల్చివేస్తామంటూ దుండగులు ఆ మెయిల్‌లో పేర్కొన్నారు. దాంతో కోర్టులో ఉన్న వారిని పోలీసులు బయటకు పంపిస్తున్నారు. కోర్టు హాల్స్ మొత్తం కాళీ చేపిస్తున్నారు. బాంబు బెదిరింపుతో ఒక్కసారిగా అలర్ట్ అయిన పోలీసులు.

## ప్రధాని మోడీకి మరో గౌరవం

### -ఆర్డర్ ఆఫ్ ఒమన్' పురస్కారం ప్రదానం

**న్యూఢల్లీ,డిసెంబర్18(నినాదం):** భారత ప్రధాని నరేంద్ర మోదీకి అంతర్జాతీయ స్థాయిలో మరో అరుద్కెన గౌరవం దక్కింది. బుధవారం ఇథియోపియా అత్యున్నత పురస్కారాన్ని అందుకున్న ప్రధాని మోదీ.. మరుసటి రోజే మరో అరుద్కెన ఘనతను దక్కించుకున్నారు. ఒమన్ దేశం కూడా తన అత్యున్నత పౌర పురస్కారంతో ప్రధాని మోదీని గౌరవించడం విశేషం. ప్రధాని మోదీ తన మూడు దేశాల పర్యటనలో భాగంగా చివరిగా ఒమన్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందరరేగా ఇరు దేశాల మధ్య పలు ఒప్పందాలు ఖరారయ్యాయి. భారత్, ఒమన్ దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో చేసిన క ృషికి గుర్తింపుగా ఒమన్ సుల్తాన్ హైతం బిన్ తారిక్.. మోదీకి 'ఆర్డర్ ఆఫ్ ఒమన్' పురస్కారాన్ని ప్రదానం చేశారు. 'ఆర్డర్ ఆఫ్ ఒమన్' అనేది ఒమన్, విదేశీయులకు ఇచ్చే అత్యంత విశిష్టమైన పౌర పురస్కారం. భారత్ %--% ఒమన్ దేశాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 70 ఏళ్లు పూర్తయిన సందరరేగా మోదీ ఒమన్‌లో పర్యటిస్తున్నారు. కాగా, ప్రధాని మోదీ ఇప్పటివరకు వివిధ దేశాల నుంచి 29 అత్యున్నత పౌర పురస్కారాలను అందుకున్నారు. ఇటీవల కువైట్ ప్రభుత్వం కూడా 'ఆర్డర్ ఆఫ్ ముబారక్ అల్%--%కబీర్'తో ఆయనను గౌరవించింది. బుధవారం ఇథియోపియా తన అత్యున్నత పురస్కారమైన 'నిషాన్ ఆఫ్ ఇథియోపియా'తో ప్రధాని మోదీని సత్కరించింది.

## కాంగ్రెస్ అగ్రనేతలకు వేధింపులు

### నిరసనలకు కాంగ్రెస్ దిగడంతో ఉద్రిక్తత

**హైదరాబాద్,డిసెంబర్18(నినాదం):** నగరంలోని గాంధీభవన్ వద్ద భారీగా పోలీసులను మోహరించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌ను ఈడీ కేసులతో వేధిస్తున్నారని పార్టీ శ్రేణులు ఆరోపించాయి. ఈ నేపథ్యంలో ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు నిరసన ర్యాలీకి సిద్ధమయ్యారు. భాజపా కార్యాలయం వరకు వెళ్లేందుకు పెద్దఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు తరలిరావడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఈ నిరసనకు అనుమతి లేదని చెప్పారు. దీంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ విరీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌తో పాటు ముఖ్యనేతలు గాంధీభవన్‌కు చేరుకున్నారు. నిరసనకు పోలీసుల నిరాకరించడంతో నేతలు అక్కడే బ్కెఠాయించారు. భాజపాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## టాంజానియాలో నల్లగొండ వాసి మృతి

**నల్గొండ,డిసెంబర్18(నినాదం):** నల్గొండ జిల్లా మునుగోడు మండలం పలివెల గ్రామానికి చెందిన బడుగు రాజు (38) టాంజానియా దేశంలో గుండెపోటుతో మ ృతి చెందారు. ఈ విషయాన్ని అతడి సహచరులు రాజు కుటుంబ సభ్యులకు తెలియజేశారు. మ ృతదేహాన్ని స్వస్థలానికి తీసుకొచ్చేందుకు స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి.. మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి ఆ దేశ రాయబారులతో మాట్లాడుతున్నారు. బడుగు రాజు టాంజానియా రాజధాని దారుస్సలాంలో జియాలాజిస్ట్‌గా పనిచేస్తున్నట్టు సమాచారం. ఆయన మరణవార్తతో గ్రామంలో విషాదం అలముకుంది. కటుఉంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు.

## ఇద్దరు అవినీతి ఉద్యోగుల పట్టివేత

### లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కిన వైనం

**హైదరాబాద్, డిసెంబర్18(నినాదం):** అవినీతికి పాల్పడ్డ ఇద్దరు ఉద్యోగులు ఏసీబీకి చిక్కారు. నిర్మల్, ఖమ్మం జిల్లాలో జరిగిన ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. నిర్మల్ జిల్లా భ్కెంసా మండలంలో తానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న జి భీమన్న గురువారం మధ్యాహ్నం బాధితుడి నుంచి రూ. 9వేలు ఫోన్ పే చేయించుకున్నందుకు ఆధారాలతో సహ ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. భ్కెంసా ఎన్‌బీ నగర్‌లో నివాసముండే ఒకరు మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు, సరెండర్ లీవ్, ఎఫ్‌టీఏ బిల్లు కోసం సీనియర్ అసిసెంట్‌ను సంప్రదించగా లంచం డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఆదిలాబాద్ రేంజ్ ఏసీబీ అధికారులను ఆశ్రయించగా వ్యూహం ప్రకారం దాడులు చేసి భీమనన్ను పట్టుకున్నారు. ఖమ్మం జిల్లా కారేపల్లి తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గా పనిచేస్తున్న ఉషా శుభ కామేశ్వరి రూ. 10 వేలు లంచం తీసుకుంటు పట్టుబడ్డారు. ల్యాండ్ మ్యుటేషన్ కోసం అవసరమైన ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికేట్‌కు ఆర్‌ఐను సంప్రదించారు. దీంతో లంచం డిమాండ్ చేసిన ఆమెకు రూ.10 వేలు బాధితులు అంది స్తుండగా మాటు వేసిన ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఆర్‌ఐపై కేసు నమోదు చేసుకుని వరంగల్ జడ్జి ఎదుట ప్రవేశపెట్టారు.

## బెళగావి రైలు బోగీలో మంటలు

**హైదరాబాద్,డిసెంబర్18(నినాదం):** హైదరాబాద్ నుంచి బెళగావి వెళ్తున్న స్పెషల్ రైలు బోగీల కింద ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి రైల్వేస్టేషన్ సవిరీపంలో ఈ ప్రమాదం జరిగింది. మంటలను గమనించిన రైల్వే సిబ్బంది వెంటనే రైలును నిలిపివేసి.. మంటలను అదుపులోకి తీసుకువచ్చింది.